# క్రాంతి కళాశాలలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవం




4


కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
బుధవారం 25 సెప్టెంబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు...



- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణకు 100 రోజుల సమయం
- నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నూతన డిజైన్ రూపకల్పన
- ఖమ్మం నగర ఓఆర్ఆర్ కు అవసరమైన సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు
- అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఉమ్మడి ఖమ్మం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిగతా 2లో..



# దేశాభివృద్ధి కి బీజేపీలో చేరండి...

- బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర

4



## తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

3



## కేటీఆర్‌తో సమావేశమైన ఎంపీ రవిచంద్ర

3



## ఆర్లగూడెం మాజీ సర్పంచ్ ( పటేల్) కొర్స రమేష్ గుండెపోటుతో మృతి

- శోకసముద్రంలో ఆర్లగూడెం
- నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పలువురు ప్రముఖులు

5



# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు...

(మొదటిపేజీ తరువాయి..)

వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్దరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణం అంశంపై, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కుంభవృష్టి వరదల కారణంగా ఖమ్మం జిల్లా తీవ్రంగా దెబ్బతిందని , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు చేపట్టి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, విద్యుత్తు, త్రాగునీటి సరఫరా మొదలగు వసతులను వేగవంతంగా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరదల కారణంగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి యధాస్థితి కోల్పోయి పక్కకు జరిగిందని , పిల్లర్లకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్లాబ్ పక్కకు జరిగిందని, రోడ్లు భవనాల శాఖ మంత్రితో మాట్లాడి వైజాగ్ కు చెందిన నిపుణుల కమిటీతో పరిశీలన జరిపామని, బ్రిడ్జిలో మొత్తం 24 స్పాన్ లలో 9 పక్కకు జరిగాయని, హై లెవెల్ కమిటీ సమావేశంలో ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పగించామని, దీని పునరుద్దరణకు మరో 100 రోజుల సమయం పడుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎప్పుడు మున్నేరు నది చరిత్రలో 42 అడుగులు వరద వచ్చినా రికార్డు లేదని, దీనికి అనుగుణంగా నిపుణుల కమిటీ ఇచ్చే రిటైనింగ్ వాల్ రీ డిజైనింగ్ చేయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలోకి వచ్చిన డ్రైయిన్ నీరు మళ్లీ నదిలోకి ఎలా వెళ్లాలి అనేది సర్వే చేస్తున్నామని అన్నారు. వెయ్యి కోట్లకు పైగా నిధులతో ఖమ్మం కోదాడ 31 కిలోమీటర్ ల జాతీయ



రహదారి పూర్తి చేసామని, అదే విధంగా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ఉగాది వరకు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, అమరావతి జాతీయ రహదారి, సూర్యాపేట, ఖమ్మం, రాజమండ్రి జాతీయ రోడ్ల మధ్యలో 6 కిలో మీటర్ల మిగులుతుందని, దీనిని కూడా 120 కోట్లు మంజూరు చేసి జాతీయ రహదారి అమరావతి రోడ్డుకు కలుపుతున్నామని, దీనితో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఖమ్మం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోనే 750 కోట్ల నష్టం జరిగిందని, వీటిని తాత్కాలికంగా పునరుద్దించేందుకు 25 కోట్లు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఖమ్మం ఆవిర్భవిస్తుందని మంత్రి పేర్కొన్నారు. లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, 3 సంవత్సరాల తరువాత మంచి ఆదాయం వస్తుందని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం తరపున భారీ స్థాయిలో సబ్సిడీ లభిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు.

ఖమ్మం నగరంలో జరిగిన ఆక్రమణల తొలగింపుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు రైతు కుటుంబాల నిర్ధారణ సర్వే చేపట్టామని, దీని ప్రకారం అర్హులకు రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు షెడ్యూల్ ఇస్తామని అన్నారు.

వరద నష్టం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందలేదని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు.

నదీ బేసిన్ పక్కన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్బన్ లో అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని మంత్రి తెలిపారు.

అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు మంత్రి సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఆర్ ను బి సిఇ మోహన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాషబోయిన వీరన్న అరెస్టుకు ఖండన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తిరుమలాయ పాలెం పోలీసులు నిన్న మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మీతో మాట్లాడాలి అని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఎటువంటి విచార ణ చేయకుండా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న పై కేవలం రాజకీయ ఉద్దేశంతో అతనిని జైలుకు పంపా లని సెక్షన్ 308 సబ్ క్లాజ్ 5 తప్పుడు కేసు పెట్టి రిమాండ్ చేశారు. ఇదేకాదు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల పై ఈ రకమైన అక్రమ కేసులు వారి ఇండ్ల పై దాడు చేస్తూ పెడుతున్న అక్రమ కేసులను తీవ్రంగ కండిస్తూ ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి కార్యకర్తలను నాయకు లను భయపెట్టాలనీ, పార్టీని దెబ్బతీయాలని చూస్తే అది మీ అవివేకం తప్ప మరొకటి ఉండదు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అస్తిత్వం లోంచి ఆవిర్భవించిన ఈ తెలంగా ణ ఉద్యమ నాయకుడైన మా కేసీఆర్ కు కేసులు కొత్తకాదు సుదీర్ఘ కాలంగా పోరాడి తెలంగాణ సాధించిన నాయకుడు బాటలో నడుస్తున్న మమ్మల్ని బయపెట్టలేరు రాబోయె రోజుల్లో మా పార్టీ ప్రభుత్వ ఏర్పాటే దేయంగా పని చేస్తామని తెలియజేస్తూ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న పై పెట్టిన అక్రమ కేసులను ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఖండించారు.

## రేపు చిట్యాల ఐలమ్మ జయంతి సభ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** వీరనారి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి సభ ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల ఐలమ్మ కేవలం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మాత్రమే కాకుండా మహిళా సాధికారత కోసం కూడా తన జీవితాన్ని అంకితం చేశారని నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరం లో గల కిమ్స్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో గురు వారం ఉదయం 10 గంటలకు చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవ సభను తలపెట్టినట్లు వివరించారు. మహిళలు ఈ సభ కు పెద్ద ఎత్తున తరలి వచ్చి , విజయ వంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

## నందమూరి బాలకృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో ఖమ్మం అన్న క్యాంటీన్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం అన్న గారి అభిమానుల ఆధ్వర్యంలో ఖమ్మం కాలవొడ్డు అన్న ఎన్టీఆర్ విగ్రహం నందు అన్నా క్యాంటీన్ ని ఈ రోజు 12:30 నిముషాలకు అన్న గారి విగ్రహానికి నివాళులర్పించి అన్న క్యాంటీన్ ని ప్రారంభించడం జరిగింది. అన్న క్యాంటీన్ నిర్వాహకులు, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్ నల్లమల రంజిత్ మాట్లాడుతూ ఈ అన్న క్యాంటీన్ సామాన్యుడు కి అందుబాటులో ఉండి ప్రతి రోజు 150 నుంచి 200 మందికి అన్నం పెట్టాలని అనే ఆలోచన తోనే అన్న గారి అభిమానుల ఆధ్వర్యంలో ఈ అన్న క్యాంటీన్ మొదలు పెట్టడం జరిగింది. ఈ అన్నా క్యాంటీన్‌కి మీ పుట్టినరోజు, మీ పెళ్లిరోజుల సందర్భంగా లేదా మీ కుటుంబ సభ్యుల పేరు మీద అన్నగారి మీద అభిమానం తో మీలో ఎవరైనా అన్నదానం చేయాలి అని అనుకుంటే ఈ అన్న క్యాంటీన్ ని సంప్రదించవచ్చు అని నిర్వహకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆంజనేయులు గౌడ్, కైలేశ్వరరావు, కిరణ్, బి.కనకయ్య, బెల్లంకొండ శీను, నిరజ్, నవీన్ తదితరులు పాలుగొన్నారు.

## వరదబాధితులకు అండగా నిలిచారు...





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రామకృష్ణా విద్యాలయంలో మంగళవారం మున్నేరు వరద బాధితుల సహాయార్థం రామకృష్ణ మఠం – హైదరాబాద్, వీఐహెచ్ ఈ – ఖమ్మం మరియు పూర్వ విద్యార్థుల సౌజన్యంతో 400 మంది బాదితులకు 25 కేజీల బియ్యం, స్టీల్ పాత్రలు, ప్లాస్టిక్ బక్కెట్స్ మరియు ఒక నెలకు సరిపడా నిత్యావసరాల కిట్స్ ను స్వామి పూజానంద గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ అర్బన్ హెల్త్ సెంటర్స్ వెంకటేశ్వర నగర్, సారధి నగర్, జూబ్లీపురా, మామిళ్లగూడెం, శ్రీనివాసనగర్, ముస్తఫానగర్ సెంటర్లలో వాలంటీర్లుగా పనిచేస్తున్న ఆశా వర్కర్స్ మరియు సుందరయ్య నగర్ లో నివాసముంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో సైకిల్ స్టాండ్ నిర్వహిస్తున్న స్తంభాద్రి వికలాంగుల సమాఖ్య సభ్యులు ఇటీవల సంభవించిన వరదలకు సర్వస్వం కోల్పోయినారు. అలాంటి 66 మంది బాధితులకు కూడా మంగళవారం కిట్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీఐహెచ్ ఈ నిర్వాహకులు దేవకి వాసుదేవరావు, వాలంటీర్లు మరియు హెల్త్ సూపర్ వైజర్ పెద్దినేని రాధాకృష్ణ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, జయంత్ పటేల్, జి పి చిరంజీవి, పెనుగొండ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షులుగా బొడ్డు అశోక్



**చింతకాని, కెరటం న్యూస్ :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటీ మండల అధ్యక్షులు గా చింతకాని మండలం బొప్పారం గ్రామం కి చెందిన బొడ్డు అశోక్ ను ఖమ్మం జిల్లా అధ్యక్షులు గూగులోత్ బావ్ సింగ్ గారు నియమించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఇచ్చినటు వంటి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి సమాచారాన్ని అవసరమైన వారికి ఇచ్చేందుకు సహాయపడతానని తెలిపారు అలాగే సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని చెప్పారు.

# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వనం నాగయ్య, కెరటం న్యూస్ :** తల్లిదండ్రులు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి రూ. 23.50 లక్షల అంచనా విలువతో చేపట్టిన జిల్లా పరిషత్ హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల పట్ల ప్రజలకు ఉన్న చులకన భావం మరిపించే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు విశ్వసించి కూసుమంచి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 936 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇది చాలా సంతోషమని, దీనికి కారణమైన ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ కరెంట్ రెండు మూడు రోజులలో అందించడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకుని 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలు 604 మందికి సైకిళ్ళు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగాఅందిస్తున్నామన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రిల్లో మినరల్ వాటర్ ప్లాంట్ లను దసరా సెలవులు లోపు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్య, వైద్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. పాఠశాల శుభ్రం చేసేందుకు కార్మికులు లేక, విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు గురవుతున్నామని హెడ్ మాస్టర్ లు తెలియజేసిన సమస్యను క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, అదేవిధంగా పాఠశాలను శుభ్రం చేసేందుకు ప్రతినెల విద్యార్థుల సంఖ్య అనుగుణంగా నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ విద్య కోసం టెక్నికల్ బృందం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని, క్రీడలను సైతం తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, త్వరలో జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలు మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో పాఠశాలలకు తల్లిదండ్రులు పంపుతున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత పిల్లలకు ఉంటుందని, మనం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కష్టపడి చదువుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా దూరంగా ఉండాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 5 రకాలుగా విద్య పై దృష్టి పెడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరుపై ప్రతి రోజూ పర్యవేక్షణ, జవాబుదారీతనంతో పేరెంట్, టీచర్స్ మీటింగ్, స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ ప్రైవేట్ కంటే మెరుగ్గా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. వంద శాతం 10వ తరగతి పరీక్ష ఫలితాలు సాధన దిశగా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం 8 నుండి 10వ తరగతి చదువుతున్న కూసుమంచి మండలానికి చెందిన 102 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, పాఠశాల హెచ్ఎం వీరస్వామి, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌తో సమావేశమైన ఎంపీ రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర. తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు. బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు,పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్, శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి, కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్,ఆలకుంట హరి,వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి బీజేపీలో చేరండి...

- బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రతిష్టను పెంచుతూ.. ప్రతీ క్షణం దేశాభివృద్ధికి పాటు పడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని బీజేపీ పార్టీ లో చేరి దేశాభివృద్ధికి కృషి చెయ్యాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని 26వ డివిజన్లో బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు మంగళవారం విస్తృతంగా పర్యటించి, ప్రజలను కలుసుకున్నారు. గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ పనితనం చూసి, దేశ భవిష్యత్తు కోసం, అవినీతి మచ్చలేని, రాజకీయ పార్టీ అయిన బిజెపిలో చేరాలని, ప్రజలను కోరారు. పార్లమెంటరీ నాయకులు, తాండ్ర వినోద రావు మాట్లాడు తూ ప్రజలు, యువత, మహిళలు, భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారని వారి అభిప్రాయము తెలియజేస్తూ బిజెపిలో సభ్యత్వం తీసుకొనడం జరిగినది, అదేవిధంగా మోడీ గారి పాలనలో ఒక రూపాయి అవినీతి లేకుండా, ప్రజా రంజకంగా పాలన సాగుతుందని, దేశ విదేశాలలో, ఆదరణ ఉన్న నాయకుడు మన నరేంద్ర మోడీ అని, భారతదేశానికి ప్రధాని కావడం వల్ల, దేశ విదేశాలలో భారత ఖ్యాతిని చాటుతున్న నరేంద్ర మోడీ ఆదర్శవం తుడిని, ప్రపంచ దేశాలు కూడా ఆయనను కీర్తిస్తున్నాయని, ప్రపంచంలో అత్యధిక సభ్యత్వముగల పార్టీలో సభ్యులుగా చేరాలని, ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని తెలియజేయడం జరిగినది. ఈ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో, భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ మారుతి వీరభద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మందా సరస్వతి, నాయకులు ఆకుల మురళి, తదితరులతోపాటు, స్థానికులు సభ్యత్వం సేకరించినట్టు బీజేపీ నేత వినోద్ రావు తెలిపారు.

## క్రాంతి కళాశాలలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవం




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి స్ఫూర్తితో విద్యార్థులు నిజ జీవితంలో సేవా తత్పరత పెంచుకోవాలని సమాజ శ్రేయస్సు కోసం తమదైన శైలిలో ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటుగా జ్ఞానాన్ని సేవా గుణాన్ని పెంపొందించుకోవా లని అర్థవంతమైన, భవిష్యత్తు నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వివరించారు. ఎన్ఎస్ఎస్ చిహ్నం నిరంతరా యంగా మార్పును సూచిస్తుందని, మానవజాతి సంక్షేమాన్ని కోరుకుంటుందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి, గ్రామ పునర్నిర్మాణం కోసం, వీలైనంత సహాయపడాలని సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ప్రకృతి విపత్తుల సందర్భంగా సహకారాన్ని అందించాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వివరించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం, ధూమపానం, మద్యపానం, వాటి వల్ల కలిగే అనర్థాలను మీ గ్రామాలలో నివాస ప్రాంతాలలో తెలియజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్పి ఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు,నరేందర్, నాగలక్ష్మి, చైతన్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిరంతరం శ్రమిస్తే విజయం సాధిస్తారు

- కె.వెంకటేశ్వరరావు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** జడ్పీహెచ్ఎస్ మడుపల్లిని సందర్శించిన కె.వెంకటేశ్వరరావు విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం.తోట నరసింహారావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు నిత్యం శ్రమిస్తే విజయం తప్పక మనదవుతుందని చెప్పారు. అలాగే ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో ఎదిగి మంచి పౌరులుగా ఉండాలని కోరారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని ఎన్ని ఆటంకాలొచ్చినా, లక్ష్యాత్మకంగా నిబద్ధతతో కృషిచేసి విజయం సాధించాలని,గురువుల పట్ల విధేయతతో వారి సూచనలననుసరిస్తూ ఎదగాలని ఆకాంక్షించారు. తన క్లాస్మేట్ మరియు స్నేహితుడైన బి.జ్ఞానేశ్వరచారిని కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వెంకటేశ్వరరావు గారిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.జ్ఞానేశ్వర చారి, బూసా కోటేశ్వరరావు, కె. ఆదాము, పి.కిషోర్,టి. జ్యోతిర్మయి,బి.వి. యన్.యం.శర్మ,ఎ.కృష్ణమూర్తి,జి.రామచంద్ర రావు,యస్.సంధ్యాలక్ష్మి,యస్.శ్రీదేవి,యం.సా ములు,యం.మాధవరావు,సిహెచ్.చిట్టిబాబు,స ూర్య ప్రకాష్ రావు,టి.సీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ జాతీయ పోటీలకు ఖమ్మం వెయిట్ లిఫ్టర్స్ ఎంపిక



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** గోవాలో అక్టోబర్ 14 నుంచి 18వతేదీ వరకు జరిగే జాతీయ బెంచ్ ప్రెస్ పోటీలకు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వెయిట్ లిఫ్టర్స్ రాపర్తి రాజా, బోయిన కార్తీక్‌లు ఎంపికయ్యారు. మేడ్చల్ లో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో ఆ యా విభాగాలలో వీరిద్దరు ప్రథమ బహుమతులు గెల్చుకున్నారు. రాపర్తి రాజా 93కిలోల (మాస్టర్స్) విభాగంలో, బోయిన కార్తీక్ 105కిలోల (సీనియర్స్)విభాగంలో ప్రథమ బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా తమ అభిమాన నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వెయిట్ లిఫ్టర్స్ గా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రాజా, కార్తీక్ లను ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక అభినందనలు తెలిపి శాలువాలతో సత్కరించారు, ఈ రంగంలో ఇంకా గొప్పగా రాణించాలంటూ, ఇందుకుగాను తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ లభిస్తాయని ఆశీర్వదించారు.

## మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** సెప్టెంబర్ 24 ఎన్ఎస్-ఎస్ డే జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు గల విద్యార్థులను వివిధ సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకునే విధంగా ఏర్పాటు చేసిన విభాగమే జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్. ప్రిన్సిపల్ బి. జైదాస్ యువకులైన విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్రానికి దేశానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో మరిన్ని సేవలు చేయాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ పిఓ బి తౌరియా,యు. కృష్ణ , పి. కమల, జి కృష్ణ, కెగురవయ్య వి. శోభారాణి అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమం

- ప్రతి విద్యార్థి సేవా భావంతో పనిచేయాలి: ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి.






**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని మీ ఇంటి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు వరదలు, విపత్తులు వచ్చిన సమయంలో, జాతరలు జరిగే సమయంలో సహాయ కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందించాలని అన్నారు. సేవా భావం గురించి తెలియజేశారు. సీనియర్ తెలుగు అజ్ఞాపకులు కే పి డి వర రాజు, బోటనీ అధ్యాపకులు పవన్ కుమార్ లు విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ డే గురించి పలు సూచనలు చేసినారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు విద్యార్థులకు ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## సొంది రమణ కుటుంబాన్ని పరామర్శించిన ఏ ఎస్ పి తెలుగు రాష్ట్రాల గౌరవ సలహాదారు కొర్స వెంకటేశ్వరరావు( కె.వి)



**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24 దుమ్ముగూడెం:** గత రెండు రోజుల క్రితం ఏఎస్పి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర రమణ క్యాన్సర్ వ్యాధితో మరణించగా ఆమె కుటుంబాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల గౌరవ సలహాదారు కోర్స వెంకటేశ్వరరావు(కెవి ) దుమ్ముగూడెం మాజీ జెడ్పిటిసి తెల్లం సీతమ్మలు ఆమె స్వగ్రామం దుమ్ముగూడెం మండలం అచ్చుతాపురంకి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా భర్త సోందె మల్లు దొర ని కలిసి తమ సానుభూతిని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని ఆయనకు తెలిపారు. అనంతరం రమణ చిన్న కర్మ కార్యక్రమం పాల్గొన్నారు. వారితోపాటు ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కుర్సం రవి కొమ్ము రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్లగూడెం మాజీ సర్పంచ్ ( పటేల్) కొర్స రమేష్ గుండెపోటుతో మృతి

- శోకసముద్రంలో ఆర్లగూడెం
- నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పలువురు ప్రముఖులు

**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24 దుమ్ముగూడెం:** భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆర్లగూడెం గ్రామ పటేల్ మాజీ సర్పంచ్ కొరస రమేష్ ( 45) మంగళవారం ఉదయం మరణించారు. తన స్వగ్రామం ఆర్లగూడెంలో సోమవారం ప్రత్తి పొలంలో పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చిన ఆయన ఎప్పటిలాగే అన్నం తిని నిద్రించాడు. మధ్యరాత్రి మూత్ర విసర్జన కని లెగిసిన ఆయన మూత్ర విసర్జన గావించి యధావిధిగా తిరిగి వచ్చి మంచంపై పడుకున్నాడు. తెల్లవారిన తర్వాత భార్య కోర్స లక్ష్మి భర్త రమేష్ ని నిద్ర లేపాలని ప్రయత్నించగా ఇటువంటి చలనం లేకపోవడంతో కంగారు పడి రమేష్ ఇంటి పక్కనే ఉన్న రమేష్ సోదరుడు సుబ్బారావుకి విషయం తెలిపింది. అతనితోపాటు పాయం సుమంత్ కొర్స సంతోష్ లు వెంటనే అక్కడికి వెళ్లి రమేష్ ను నిద్రలేపే ప్రయత్నం చేయగా ఇటువంటి చలనం కనిపించకపోవడంతో గుండెకు సిపిఆర్ చేశారు అయినప్పటికీ ఇటువంటి ఫలితం లేకపోవడంతో హుటా హుటిన వాహనంపై ములకపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ పరీక్షించి తాను రమేష్ కి ఏం జరిగిందో నిర్ధారించలేను అని తెలపడంతో అక్కడనుండి భద్రాచలం ఓ ప్రైవేటు హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. హాస్పిటల్ వైద్యునికి విషయం తెలియజేయడంతో రమేష్ ని తీసుకు వెళ్లిన వాహనంలోనే ఉంచి పరీక్ష చేసిన ఆయన అప్పటికే మరణించాడు అని తెలపడంతో స్వగ్రామం ఆర్లగడానికి తీసుకువచ్చారు. రమేష్ మరణంతో ఆర్లగూడెంలో విషాద సాయలు అలముకోగా గ్రామం శోకసముద్రంలో మునిగింది. తాను యువకుడిగా ఉన్న సమయంలోనే భారత కమ్యూనిస్టు పార్టీలోచేరిన రమేష్ అంకితభావంతో పనిచేసి ఇది పార్టీకి ఆర్లగూడెం గ్రామానికి ఎనలేని కృషి చేశారు. దీంతో రమేష్ని సిపిఐ పార్టీ తరపున ఆర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేయించగా 2005- 2011 సంవత్సరంల మధ్యకాలంలో ఆర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఈ క్రమంలోనే రమేష్ క్రమశిక్షణ నలుగురు ని కలుపుకుపోయే గుణం నాయకత్వ లక్షణాలను గుర్తించిన గ్రామస్తులు ఆదివాసి గ్రామాలలో అతి ముఖ్యమైన గ్రామ పటేల్ పదవిని ఆయనకు అప్పచెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు కూడా ఆర్లగూడెం గ్రామ పటేల్ గా కొనసాగుతూ గ్రామాన్ని ఐక్యపరుస్తూ గ్రామం ఒకటే మాట ఒకటే మాటగా నిలుపుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించడంలో ఆయన ముందు ఉన్నాడు. గ్రామ యువతకు ఎన్నో సలహాలు సూచనలు ఇస్తూ రమేష్ పెద్దదిక్కుగా ఉన్నాడు. అంత కీలకమైన వ్యక్తి గుండెపోటుతో తనువు సాధించడంతో ఆయన స్నేహితులు శిష్యులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడు రమేష్ కి సాయి లిఖిత ఏకైక కుమార్తె ఉండగా లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. రమేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ పెళ్ళాం





వెంకట్రావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పలువురు ప్రముఖులు.లి

ఆర్లగూడెం గ్రామ పటేల్ మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ మరణ వార్త తెలుసుకున్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం ఆర్లగూడెం గ్రామం చేరుకొని రమేష్ భౌతికకాయం వద్ద పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. రమేష్ మరణ వార్త తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష ఆర్లగూడెం చేరుకొని ఆయన భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించారు. మృతుడు రమేష్ కు నివాళులర్పించిన వారిలో సిపిఐ దుమ్ముగూడెం మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్, బి ఆర్ ఎస్ భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ జెడ్పిటిసి తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజ శ్రీనివాసరావు దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షులు కిలిమి ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ) కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు( అబ్బులు ) బి ఆర్ ఎస్ నాయకులు కనికి రాముడు పలువురు ప్రముఖులు రమేష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కొర్స రమేష్ అంత్యక్రియలు స్వగ్రామం ఆర్లగూడెంలో జరగనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

# తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బీజేపీ

- మోడీ పాలనతో విశ్వ గురువుగా భారత్
- విజయవంతంగా నడుస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం....మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కొండపల్లి

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదిగిందని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం వారు స్థానిక నాయకులు ముఖ్య కార్యకర్తలు కలిసి నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన





సమావేశంలో వారు మాట్లాడుతూ, దేశంలో మూడోసారి మూడవసారి ప్రజలు భారతీయ జనతా పార్టీకి మోడీ నాయకత్వానికి పట్టం కట్టారని అన్నారు. గడిచిన కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ప్రపంచ వేశాలను విశ్వ గురువుగా దేశాన్ని నిలిపిన ఘనత నరేంద్ర మోడీ దే అన్నారు. దేశంలో బిజెపి పార్టీకి ప్రజల్లో విశ్వాసం ఆదరణ పెరిగిందని ఎందుకు దేశవ్యాప్తంగా నమోదైన 10 కోట్ల సభ్యత్వాలు నిదర్శనమని వారు అన్నారు. ఇదే పరంపర రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా మారి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు క్షేత్రస్థాయిలో పార్టీకి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పట్టణంలో నిర్వహించిన సభ్యత నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎడ్ల అశోక్ రెడ్డి, తిరుమల పల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, శ్రీహరి మీనుగు శంకర్ మోహన్ రావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.